"మధురమైన పిల్లలూ - మీ బుద్ధిని ఏ దేహధారిలోనూ వేలాడనివ్వకూడదు, ఒక్క విదేహీ తండ్రిని స్మృతి చేయాలి మరియు ఇతరులకు కూడా తండ్రి స్మృతినే ఇప్పించాలి"

ప్రశ్న:- తమ జీవితాన్ని వజ్రము వలె శ్రేష్ఠముగా తయారుచేసుకునేందుకు ముఖ్యంగా ఏ విషయాల పట్ల అటెన్షన్ కావాలి?

జవాబు:- 1. భోజనాన్ని చాలా యోగయుక్తంగా ఉంటూ తయారుచేయాలి మరియు తినాలి. 2. ఒకరికొకరు తండ్రి స్మృతిని ఇప్పించుకుంటూ ప్రాణదానాన్ని ఇవ్వాలి. 3. ఏ వికర్మను చేయకూడదు. 4. వ్యర్థమైన మాటలు మాట్లాడేవారి సాంగత్యము నుండి స్వయాన్ని సంభాళించుకోవాలి, పరచింతనకు సంబంధించిన విషయాలను మాట్లాడకూడదు. 5. ఏ దేహధారి పట్ల మీ బుద్ధి యొక్క ఆసక్తిని ఉంచకూడదు, దేహధారికి వేలాడకూడదు. 6. అడుగడుగునా అవినాశీ సర్జన్ నుండి సలహా తీసుకుంటూ ఉండాలి. మీ వ్యాధిని సర్జన్ నుండి దాచిపెట్టకూడదు.

ఓంశాంతి. పిల్లలు ఎవరి స్మృతిలో కూర్చున్నారు? (శివబాబా) శివబాబానే స్మృతి చేయాలి, ఇతర ఏ దేహధారిని స్మృతి చేయకూడదు. మీ ఎదురుగా ఈ దేహధారి కూర్చుని ఉన్నారు, వీరిని కూడా స్మృతి చేయకూడదు. మీరు కేవలం ఒక్క విదేహిని మాత్రమే స్మృతి చేయాలి, వారికి తమదంటూ దేహము లేదు. ఈ మమ్మా, బాబా మరియు అనన్యులైన సర్వీసబుల్ పిల్లలు ఎవరైతే ఉన్నారో, వారందరూ శివబాబా ద్వారా నేర్చుకుంటారు. కావున స్మృతి కూడా శివబాబానే చేయాలి. ఒకవేళ ఎవరికైనా పిల్లలెవరైనా వెళ్ళి అర్థం చేయించినా కూడా, బుద్ధిలో - శివబాబా వీరిని చదివించారు అని భావించాలి. బుద్ధిలో శివబాబా స్మృతి ఉండాలి, అంతేకానీ దేహధారులది కాదు. ఒకవేళ ఈ దేహధారిని మీరు స్మృతి చేస్తే, అది సాధారణమైన విషయము అవుతుంది. తండ్రి అంటారు, ఎప్పుడూ కూడా దేహధారికి వేలాడకూడదు, ఎవరైతే అందరికీ సద్గతినిచ్చేవారు ఉన్నారో, మీరు ఆ ఒక్కరినే స్మృతి చేయాలి. ఒకవేళ మీరు ఈ సాకారుడిని స్మృతి చేస్తే ఆ స్మృతి నిష్ఫలమైనది. ఏ విధంగానైతే లౌకిక తండ్రిని పిల్లలు స్మృతి చేస్తారు, దాని వలన లాభమేమీ ఉండదు. మమ్మల్ని ఫలానా బ్రాహ్మణి చదివించాలి అని ఎవరైనా బ్రాహ్మణిని స్మృతి చేసినా, అది నిష్ఫలమవుతుంది. ఎవ్వరి స్మృతి ఉండకూడదు. మమ్మల్ని శివబాబా చదివిస్తున్నారు, కళ్యాణకారుడు శివబాబా. దేహధారిపై ఎప్పుడూ బలిహారమవ్వకూడదు. ఈ బాబా కూడా మీకు మన్మనాభవ అని చెప్తారు. దేహధారిని స్మృతి చేస్తే దుర్గతిని పొందుతారు. కొందరికి బ్రాహ్మణితో బుద్ధి జోడించబడుతుందని తండ్రికి తెలుసు, ఇది తప్పు. దేహధారి పట్ల ఆసక్తి ఉండకూడదు. బాబా ఆజ్ఞ - నన్నొక్కరినే స్మృతి చేయండి. ఉదయము లేచి నన్ను స్మృతి చేయండి. దేహధారిని లౌకికము అని అంటారు. వారిని స్మృతి చేయకూడదు. ఒక్క నిరాకారుడినైన నన్నే స్మృతి చేయండి. మహిమ కూడా ఒక్కరికే ఉంది. శివాయ నమః, శివుడు విదేహి. వారసత్వము మీరు తండ్రి నుండి తీసుకోవాలి. ఈ దేహము కూడా వారిది కాదు.

తండ్రి అంటారు, ఈ శరీరము ద్వారా నేను కేవలం మిమ్మల్నే చదివిస్తాను ఎందుకంటే నాకు నాదంటూ శరీరము లేదు, అందుకే వీరి ఆధారాన్ని తీసుకుంటాను. కల్పక్రితం వీరి ద్వారా సహజ రాజయోగాన్ని నేర్పించాను, తద్వారా మీరు పావనంగా అయ్యారు. నా సేవయే ఇది - పతితులను పావనంగా చేయడము. ఇకపోతే, కృప లేక ఆశీర్వాదాలను అడగడం వ్యర్థము. ఈ విషయాలు భక్తి మార్గంలో నడుస్తాయి, ఇక్కడ ఉండవు. ఎవరైనా అనారోగ్యంపాలైతే నేను వారిని బాగుచేస్తాను అని కాదు. ఇది నా వ్యాపారం కాదు. పతితులమైన మమ్మల్ని వచ్చి పావనంగా తయారుచేసి దుర్గతి నుండి సద్గతిలోకి తీసుకువెళ్ళండి అని పిలుస్తారు. పాడుతారు కానీ అర్థం తెలియదు. భక్తులైతే మొత్తం ప్రపంచమంతటా ఉన్నారు, వారందరూ ఎవరిని స్మృతి చేస్తారు. ఒక్క పతితపావనుడైన తండ్రిని. వీరు మొత్తం ప్రపంచంలోని మనుష్యులందరికీ ముక్తిదాత, మార్గదర్శకుడు కూడా. దుఃఖము నుండి విముక్తులుగా చేసి పరంధామంలోకి తీసుకువెళ్ళేది తండ్రి మాత్రమే. కావున తండ్రి యొక్క శ్రీమతంపై నడవాలి. ఈ పరిస్థితిలో ఏం చేయాలి అని అంటూ అడుగడుగునా సలహా తీసుకోవాలి. సర్జన్ అయితే ఒక్కరే. వీరు (బ్రహ్మ) ఈ సర్జన్ ఉండేటువంటి మరియు మాట్లాడేటువంటి స్థానము. ఈ సర్జన్ ఇచ్చేటువంటి మతాన్ని ఇంకెవ్వరూ ఇవ్వలేరు. పిల్లలు సమయాన్ని వ్యర్థం చేయకూడదు. రోజురోజుకు ఆయువు తగ్గుతూ ఉంటుంది. వినాశనం ఎదురుగా నిలబడి ఉంది - నిర్లక్ష్యం చేస్తే చాలా పశ్చాత్తాప పడవలసి ఉంటుంది. పరచింతనకు సంబంధించిన విషయాలు మాట్లాడడంలో సమయం వ్యర్థం చేస్తే మీకు

చాలా నష్టం కలుగుతుంది. మీరు ఇతరులను రక్షించాలి. మనుష్యులు ఒకరినొకరు తండ్రితో కలిపించరు, మరి కాస్త దూరం చేస్తారు. ఈ సమయంలో అందరిదీ దిగే కళ కావున తప్పకుండా తప్పుడు మతాన్ని ఇస్తారు. పిల్లలకు ఇప్పుడు జ్ఞానం లభించింది కావున ఏ వికర్మలు చేయకూడదు, దాచిపెట్టకూడదు. మనం జన్మ-జన్మాంతరాలుగా పాపాలు చేస్తూనే వచ్చామని మీకు తెలుసు. ఒకవేళ తండ్రికి చెందినవారిగా అయి పాపాలు చేస్తూ ఉంటే ఇంకేమనాలి. మమ్మల్ని పరమాత్మ చదివిస్తున్నారు అని అంటూ ఉంటారు మరియు స్వయం పాపాలు చేస్తూ ఉంటారు! పాపం చేసిన తర్వాత అది చెప్పకపోతే ఆ భారము దిగదు. ఆ అలవాటు పక్కా అయిపోతుంది. మమ్మల్ని ఎవ్వరూ చూడరు అని భావిస్తారు. భగవంతుడు అయితే చూస్తారు కదా. లేదంటే గర్భంలో శిక్ష ఎలా లభిస్తుంది? మా ద్వారా ఈ పాపం జరిగింది అని లోలోపల మనస్సు తింటూ ఉంటుంది. ఒకవేళ ఎవరైనా వికారాలలోకి వెళ్ళి మళ్ళీ ఇక్కడికి వచ్చి కూర్చున్నారనుకోండి, తండ్రికైతే తెలుస్తుంది - వీరు చాలా తుచ్ఛ బుద్ధి కలవారు, అర్థం చేసుకోరు, పాపాలు చేస్తూనే ఉంటారు, వినిపించరు అని. చాలా విషయాలు సాకార తండ్రికి కూడా తెలుస్తాయి, కానీ పిల్లలు వినిపించరు. తండ్రి అంటారు, పాపాలు చేస్తూ ఉంటే అవి వృద్ధి చెందుతూ ఉంటాయి, అప్పుడు వంద రెట్లు శిక్షను అనుభవించవలసి ఉంటుంది. దొంగ దొంగతనం చేస్తూ ఉంటాడు, అతడికి దొంగతనం తప్ప ఇంకేమీ తోచదు. అటువంటివారిని జైలు పక్షి అని అంటారు. తండ్రి పిల్లలకు ఏమని అర్థం చేయిస్తారంటే, ఒకవేళ ఎవరైనా తండ్రి స్మృతిని ఇప్పించేటువంటి విషయాలు కాకుండా పరచింతనకు సంబంధించిన విషయాలు మాట్లాడితే వారు శత్రువు అని భావించండి. వ్యర్థమైన విషయాలు మాట్లాడకూడదు, వినకూడదు. శివబాబాను స్మృతి చేయండి అని ఒకరికొకరు అటెన్షన్ ఇప్పించుకుంటూ ఉండండి. ఫలానావారు నాకు ఎందుకు చెప్తారు అని కొంతమందికి కోపం కూడా వస్తుంది. కానీ స్మృతిని ఇప్పించడము మీ కర్తవ్యము. స్మృతితో వికర్మలు వినాశనమవుతాయి. ఎప్పటివరకైతే కర్మాతీత అవస్థ రాదో, అప్పటివరకు మనసా, వాచా, కర్మణా ఏవో ఒక పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. కర్మాతీత అవస్థ చివర్లో వస్తుంది. అది కూడా కొద్దిమందే పాస్ విత్ ఆనర్ గా అవుతారు. ఎవరైతే సేవ చేయరో వారికి ఇటువంటి అవస్థ రాదు. ఎవరైతే సేవలో ఉంటారో, వారు పరమపిత పరమాత్మతో మీకు ఏం సంబంధం ఉంది అని ఒకరికొకరు గుర్తు చేస్తూ ఉంటారు. బాబా తమ ఉదాహరణ కూడా చెప్తారు, నేను కూడా భోజనం చేయడానికి కూర్చున్నప్పుడు, స్నానం చేసేటప్పుడు నాకు కూడా - శివబాబాను స్మృతి చేయండి అని స్మృతినిప్పించండి. ఒకవేళ స్వయం స్మృతి చేయకపోయినా కానీ, బాబా డైరెక్షన్ ను అమలులోకి తీసుకురావాలి. ఒకవేళ తమ కళ్యాణము చేసుకోవాలనుకుంటే ఒకరికొకరు స్మృతినిప్పించుకోండి. బ్రహ్మాభోజనానికి చాలా మహిమ ఉంది. భోజనం తయారుచేసే బ్రాహ్మణుల యొక్క యోగం సరిగ్గా ఉండాలి, అప్పుడే భోజనంలో శక్తి వస్తుంది. స్మృతితోనే మీకు ప్రాణదానం లభిస్తుంది. తమ జీవితాన్ని వజ్రం వలె తయారుచేసుకోవాలి. అన్నింటికన్నా సహజమైన విషయము, నన్ను స్మృతి చేయండి మరియు పవిత్రంగా అవ్వండి. పతితంగా అయితే 100 రెట్లు శిక్ష పడుతుంది. తండ్రినైన నన్ను స్మృతి చేస్తే వికర్మలు కూడా వినాశనమవుతాయి మరియు నేను వారసత్వాన్ని ఇస్తాను. కొద్దిగానే స్మృతి చేస్తే వారసత్వం కూడా కొద్దిగానే లభిస్తుంది. గీతలో కూడా ఆదిలో మరియు అంతిమంలో మన్మనాభవ అన్న పదం వస్తుంది. ఏ దేహధారి స్మృతి రాకూడదు. శివబాబాను స్మృతి చేస్తే మీ కళ్యాణము జరుగుతుంది. పాపాలు దగ్ధమవుతాయి. గంగలో స్నానం చేయడముతో పాపాలేమీ వినాశనమవ్వవు. భావన ఉంది అని అంటారు కానీ అక్కడ ఆ భావనే తప్పు. గంగ పతిత-పావని కాదు. పతిత-పావనుడు ఒక్క తండ్రే. ఏ స్థూలమైన వస్తువును మీరు స్మృతి చేయకూడదు. ఒక్క శివబాబానే స్మృతి చేయాలి.

ఓ గాడ్ ఫాదర్, ఓ పరమపిత పరమాత్మా అని ఆత్మ అంటుంది. తండ్రి అంటారు, నేను వచ్చాను, చాలా సహజమైన ఉపాయాన్ని తెలియజేస్తున్నాను - నన్ను స్మృతి చేయండి. అంతిమంలో నా స్మృతి ఉంటే మీరు నా వద్దకు వచ్చేస్తారు. జీవము మరియు ఆత్మ ఉంటాయి కదా. మనుష్యాత్మను పాపాత్మ, పుణ్యాత్మ అని అంటారు. పుణ్య పరమాత్మ అని అనరు. ఆత్మయే పతితముగా అవుతుంది, అప్పుడిక శరీరము కూడా పతితమైనది లభిస్తుంది. తండ్రి ఆత్మలతో మాట్లాడుతారు. ఆత్మ అవినాశీ. తండ్రి, పిల్లలు ఇరువురూ అవినాశీ. తండ్రి అంటారు - ప్రియమైన, చాలాకాలం దూరమైన తర్వాత కలిసిన పిల్లలూ, నేను ఒక్క సారే వచ్చి మిమ్మల్ని పావనంగా చేస్తాను, మిమ్మల్ని ఆత్మాభిమానులుగా చేసి ఇలా చెప్తాను - అశరీరి భవ, తండ్రినైన నన్ను స్మృతి చేయండి. అంతే, ఇది ఆత్మ యొక్క యాత్ర. అది శారీరక యాత్ర. ఆత్మలు ఇప్పుడు తిరిగి వెళ్ళాలి అని ఇక్కడ మీకు తెలుసు. యోగాగ్నితోనే మీ జన్మ-జన్మాంతరాల పాపాలు అంతమవుతాయి. మీరు బ్రాహ్మణులుగా అవ్వాలి. అలా అవ్వకపోతే ప్రజలలో తేలికపాటి పదవిని పొందుతారు. ఎంతో కొంత వింటే అది వినాశనమవ్వదు. ఎవరైతే బాగా చదువుకుంటారో మరియు చదివిస్తారో, వారే ఉన్నత పదవిని పొందుతారు. సహజాతి సహజమైన విషయము స్మృతికి సంబంధించినది. పరమపిత పరమాత్మను స్మృతి చేయాలి. ఉన్నతోన్నతమైనవారు ఒక్క భగవంతుడే - అందుకే పాటలు కూడా శివబాబావే పాడితే

మంచిది. మాకు శివబాబా వినిపిస్తారు అని అంటూ మీ బుద్ధి అక్కడ ఉండాలి. ఇప్పుడు నాటకం పూర్తవుతుంది. పాత్రధారులమైన మనమందరము ఇప్పుడు శరీర భానాన్ని విడిచి తిరిగి ఇంటికి వెళ్ళాలి. తండ్రిని స్మృతి చేస్తే వికర్మలు వినాశనమవుతాయి, ఇక ఎంత స్మృతి చేస్తే అంత ఉన్నత పదవిని పొందుతారు. ఏ విధంగానైతే ఒక స్తంభం పెడతారు కదా, ఎవరైతే అక్కడికి పరుగెడుతూ వెళ్ళి దానిని పట్టుకుని మొదట తిరిగి వస్తారో, వారు గెలుస్తారు. మీ స్తంభము శివబాబా. ఇది స్మృతి యాత్ర యొక్క పరుగు. ఎంతగా స్మృతి చేస్తారో అంత త్వరగా స్తంభం వద్దకు చేరుకుంటారు, ఆ తర్వాత స్వర్గంలోకి రావాలి. ఈ యాత్రలో అలసిపోకూడదు. ఇప్పుడిక దుఃఖధామం సమాప్తమయ్యింది. మనమైతే సుఖధామంలోకి, శాంతిధామంలోకి వెళ్ళాలి. ఈ రోజు దుఃఖధామము ఉంది, రేపు సుఖధామము ఉంటుంది. ఇప్పుడు ఈ తండ్రి స్మృతినే అందరికీ ఇప్పించండి. తండ్రి అరచేతిలో స్వర్గాన్ని తీసుకువచ్చారు. వారంటారు, నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే నావ తీరానికి చేరుకుంటుంది, సమయాన్ని వ్యర్థం చేయకండి. భక్తిలో కూడా పరచింతనకు సంబంధించిన విషయాలను చాలా మాట్లాడారు. భగవంతుడా, మా సద్గతి చేయడానికి రండి అని భక్తిలో ఎంతగా ఆర్తనాదాలు చేస్తారు. ఇప్పుడు తండ్రి వచ్చారు, పిల్లలూ, పవిత్రంగా అవ్వండి అని అర్థం చేయిస్తారు. యుగళులు కలిసి ఉండండి కానీ నిప్పు అంటుకోవడం లేదు కదా అని చూసుకోండి. నిప్పు అంటుకుంటే పదవి భ్రష్టమవుతుంది. ఒక్కసారి నిప్పు అంటుకుంటే ఇక అంటుకుంటూనే ఉంటుంది, అందుకే స్వయాన్ని సంబాళించుకోవాలి కూడా. యోగములో ఉండే ప్రాక్టీస్ చాలా ఉండాలి. యోగములో ఉన్నప్పుడు ఎంత శబ్దము వస్తున్నా, భూకంపాలు వస్తున్నా, బాంబులు పడుతున్నా ఏం జరుగుతుందో చూడాలి. ఈ విషయాలకు భయపడకూడదు. రక్తపు నదులు భారత్ లోనే ప్రవహించనున్నాయి అనైతే తెలుసు. విభజన సమయంలో రక్తపు నదులు ప్రవహించాయి కదా. ఇప్పుడైతే చాలా ఆపదలు రానున్నాయి, మీరు చూస్తారు, వేటకు అది మృత్యువు, వేటగానికి వేట. మీరు ఫరిశ్తాలుగా అవుతున్నారు. ఎవరైతే మంచి సర్వీసబుల్ గా ఉంటారో, వారే ఆ సమయంలో నిలవగలరు, ఇందులో చాలా దృఢత్వము కావాలి, శివబాబాను స్మృతి చేయాలి. శివబాబా వంటి మధురమైన తండ్రి ఇంకెప్పుడూ లభించజాలరు. వారి మతముపైనే నడవాలి. ముఖ్యమైన విషయమే, పవిత్రంగా అవ్వడము. ఎవరైతే వికారాలలోకి వెళ్తారో, వారిని పతితులు అని అంటారు. దేవతలు ఉన్నదే సంపూర్ణ నిర్వికారులు. ఇక్కడైతే అందరూ వికారులు. అది శివాలయము. ఇది వేశ్యాలయము. ఇప్పుడు వికారుల నుండి నిర్వికారులుగా అయి స్వర్గం యొక్క రాజ్య భాగ్యాన్ని తీసుకోవాలి. తండ్రి అంటారు, నేను పావన ప్రపంచాన్ని స్థాపన చేయడానికి వచ్చాను. మిమ్మల్ని నేను పావన ప్రపంచానికి యజమానులుగా చేస్తాను. కేవలం పవిత్రముగా అయ్యే సహాయము చేయండి, అందరికీ తండ్రి యొక్క ఆహ్వానాన్ని ఇవ్వండి. 5000 సంవత్సరాల క్రితం కూడా నేను గీతను వినిపించినప్పుడు - నన్నొక్కరినే స్మృతి చేస్తే పావనంగా అవుతారు అని చెప్పాను. చక్రాన్ని తిప్పితే చక్రవర్తీ రాజా, రాణిగా అవుతారు. ఆరోగ్యము, ఐశ్వర్యము మరియు సంతోషము లభిస్తాయి. సత్యయుగములో అన్నీ ఉండేవి కదా. తండ్రి అంటారు, నన్ను స్మృతి చేసినట్లయితే 21 జన్మలు ఎప్పుడూ రోగులుగా అవ్వరు. స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ ఉన్నట్లయితే మీరు చక్రవర్తీ రాజులుగా అవుతారు. నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను - భగవానువాచ, బాబా కేవలం భగవంతుడు మరియు వారసత్వము గురించి చదివిస్తారు. మన్మనాభవ మరియు మధ్యాజీభవ, అంతే. చదువు కూడా ఎంత సహజమైనది. హృదయంపై కేవలం ఇదే రాసుకోండి, అంతే. ఈ వ్యాపారం యొక్క యుక్తిని గురువు నుండి అరుదుగా ఏ ఒక్క వ్యాపారియో తీసుకుంటారు. ఆ వ్యాపారాలు మొదలైనవి చేసుకుంటే చేసుకోండి, వద్దు అని ఏమైనా అంటారా. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలు, ఎవరైతే స్వయము కూడా భగవంతుడిని మరియు వారసత్వాన్ని స్మృతి చేస్తారో మరియు ఇతరులకు కూడా స్మృతిని ఇప్పిస్తారో, వారే ప్రియముగా అనిపిస్తారు. ఇటువంటి పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్మృతి యాత్రలో అలసిపోకూడదు. ఒకరికొకరు అటెన్షన్ ఇప్పిస్తూ తండ్రి స్మృతిని ఇప్పించుకోవాలి. తమ సమయాన్ని వ్యర్థం చేసుకోకూడదు. పరచింతనకు సంబంధించిన విషయాలను మాట్లాడకూడదు, వినకూడదు.

2. పాస్ విత్ ఆనర్ గా అయ్యేందుకు మనసా-వాచా-కర్మణా ఎటువంటి పొరపాటును చేయకూడదు.

వరదానము:- దృఢ సంకల్పం ద్వారా అసంభవాన్ని సంభవం చేసి సఫలతను అనుభవం చేసే నిశ్చిత విజయీ భవ

సంగమయుగానికి విశేషమైన వరదానం ఉంది - అసంభవాన్ని సంభవం చేయడము, అందుకే ఎప్పుడూ

- ఇది ఎలా అవుతుంది అని ఆలోచించకండి. 'ఎలా' అన్నదానికి బదులుగా 'ఇలా' అని ఆలోచించండి. ఏ నిశ్చయం పెట్టుకుని ముందుకు వెళ్ళాలంటే - ఇది జరిగే ఉంది, కేవలం ప్రాక్టికల్ లోకి తీసుకురావాలి, రిపీట్ చేయాలి. దృఢ సంకల్పాన్ని ఉపయోగించండి. సంకల్పంలో కూడా ఏమిటి-ఎందుకు అన్న అలజడి ఉండకూడదు, అప్పుడిక విజయం నిశ్చితము. దృఢ సంకల్పాన్ని ఉపయోగించడము అనగా సహజంగా సఫలతను ప్రాప్తి చేసుకోవడము.

స్లోగన్:- సదా చేసే మరియు చేయించే తండ్రి యొక్క స్మృతి ఉన్నట్లయితే భానము మరియు అభిమానము సమాప్తమవుతాయి.